TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం - దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-111 | పేజీలు:-4 | సోమవారం 30-03-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## అమెరికాతో చర్చలకు సిద్ధం.. కానీ 5 షరతులు



- అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి
- అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటించింది..

అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో మిగతా 2లో

## సౌదీ యువరాజు నన్ను ప్రసన్నం చేసుకుంటున్నారు.



- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ తనను ప్రసన్నం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో సౌదీ అరేబియా మిగతా 2లో

### సోషల్ మీడియా అసత్య వార్తలతో

## దేశం ఇబ్బంది పడింది!

యువతే దేశానికి అసలైన ఆస్తి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు

రాష్ట్రాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన

గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత ఉందని వస్తున్న వదంతులను నమ్మొద్దని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు

సోషల్ మీడియాలో వస్తున్న అసత్య వార్తలతో అనేక రకాలు ఇబ్బందులు వస్తున్నాయని, దీంతో ఒక్క కుటుంబమో, ఒక వ్యక్తి ఇబ్బంది పడడం లేదని, యావత్ దేశం ఇబ్బంది పడేలా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు



గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత ఉందని వస్తున్న వదంతులను నమ్మొద్దని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య వార్తలతో అనేక రకాలు ఇబ్బందులు వస్తున్నాయని, దీంతో ఒక్క కుటుంబమో, మిగతా 2లో

### కాళేశ్వరం పాపం కేసీఆర్‌దే..

## మరి చర్యలేవి?

**కేటీఆర్, హరీశ్ రావు మధ్య గొడవ!**

**హరీశ్ తమ్ముడి విషయంలో నో చెప్పడంతో కక్ష**

**అధికారులకు ఆదేశాలిచ్చింది ఆయనే కదా..**

- ★ కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా బాధ్యుడని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తేలినప్పటికీ, ఆయనపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
- ★ ఆదివారం అసెంబ్లీలో కాళేశ్వరంపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ★ ప్రాజెక్టు రీ-డిజైనింగ్ పేరుతో జరిగిన లక్షల కోట్ల దోపిడీకి సూత్రధారి ఎవరో నివేదిక స్పష్టం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.
- ★ కేసును సీబీఐకి అప్పగించి నెలలు గడుస్తున్నా సరే ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.
- ★ ప్రాజెక్టు రీ-డిజైనింగ్ నుంచి బ్యారేజీల నిర్మాణం వరకు ప్రతి చిన్న నిర్ణయం కూడా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా తీసుకున్నవేనని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.



కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా బాధ్యుడని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తేలినప్పటికీ, ఆయనపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం అసెంబ్లీలో కాళేశ్వరంపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టు రీ-డిజైనింగ్ పేరుతో జరిగిన లక్షల కోట్ల దోపిడీకి సూత్రధారి ఎవరో నివేదిక స్పష్టం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కేసును సీబీఐకి అప్పగించి మిగతా 2లో

## రైల్వే లైన్ పేరుతో ఇండ్లు కూల్చితే ఊరుకోం



- ❄ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరిక
- ❄ రైల్వే డబుల్ లైన్ నిర్మాణం పేరుతో దక్షిణ మధ్య రైల్వే పేదల ఇండ్లకు ఎసరు పెడుతున్నదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు.
- ❄ ఎన్నో ఏండ్ల నుంచి రైల్వే లైన్ చుట్టుపక్కల నివాసముంటున్న ప్రజలకు రైల్వే శాఖ చేపడుతున్న విస్తరణ పనులు జీవన్మరణ సమస్యగా మారినట్టు ఆవేదన వ్యక్తం చేశారు.

రైల్వే డబుల్ లైన్ నిర్మాణం పేరుతో దక్షిణ మధ్య రైల్వే పేదల ఇండ్లకు ఎసరు పెడుతున్నదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మిగతా 2లో

### ప్రతిపక్షానికో న్యాయం..

## మంత్రులకో న్యాయమా?

**అనుమతుల్లేకుండా 'రాఘవ' మైనింగ్: హరీశ్‌రావు**

- పొంగులేటి పేరు ప్రస్తావనపై మంత్రుల అభ్యంతరం..
- దాడుల్లో దొరికినా ప్రభుత్వ చర్యలేవీ?
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనుమతుల్లేకుండానే హైదరాబాద్‌లో మైనింగ్ చేస్తోందని బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అనుమతుల్లేకుండానే హైదరాబాద్‌లో మైనింగ్ చేస్తోందని మిగతా 2లో

### "నేను తరచూ చెబుతుంటాను

## -ఎవరు ఆడతారో వారే అభివృద్ధి చెందుతారు

**జమ్మూ కాశ్మీర్ క్రీడా స్ఫూర్తి**

- మహిళా క్రీడాకారిణుల ముందంజ
- రంజీ ట్రోఫీలో జమ్మూ కాశ్మీర్ చారిత్రక విజయం
- మన్ కీ బాత్ 132 వ ఎపిసోడ్: క్రీడా విప్లవం నుంచి ప్రపంచ సంక్షోభం వరకు.. ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు!
- నరేంద్ర మోడీ భారత ప్రధానిగా భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి నెల చివరి ఆదివారం మన్ కీ బాత్ ద్వారా ప్రజలకు సందేశం ఇస్తున్న విషయం తెలిసిందే.



నరేంద్ర మోడీ భారత ప్రధానిగా భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి నెల చివరి ఆదివారం మన్ కీ బాత్ ద్వారా ప్రజలకు సందేశం ఇస్తున్న విషయం తెలిసిందే.రేడియో ద్వారా వచ్చే ఈ సందేశం కోసం దేశవ్యాప్తంగా ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. మిగతా 2లో

## నా సొంత భూమిని కేటీఆర్ వదల్లేదు



- ⌘ తెలంగాణ రాజకీయంలో మైనింగ్ మంటలు రేగాయి. అసెంబ్లీ వేదికగా మైనింగ్, ఇసుక అక్రమ రావాణాపై అధికార, విపక్షాల మధ్య రచ్చ పీక్స్ కు చేరింది.
- ⌘ ఈ క్రమంలో ఆదివారం శాసనసభలో ఇరు పక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగగా కేటీఆర్‌పై ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

తెలంగాణ రాజకీయంలో మైనింగ్ మంటలు రేగాయి. అసెంబ్లీ వేదికగా మైనింగ్, మిగతా 2లో

## బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారు



- ▶▶ బీఆర్ఎస్ నేతలు బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు.
- ▶▶ నాయకులను బ్లాక్‌మెయిల్ చేసి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని అన్నారు.
- ▶▶ పదేళ్ల హౌస్ కమిటీలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అని ప్రశ్నించారు. మిగతా 2లో

### 'శివతాండవం చేస్తాను'

## అనడం అహంకారమే

**మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి**

**దేవుడి పేరుతో ప్రజలకు మోసం: కేటీఆర్**

**ప్రతిపక్ష నాయకులను బెదిరించే ధోరణి**

- ➤ మూసీ పునరుజ్జీవంతో రూ.లక్షన్నర కోట్ల అవినీతి
- ➤ ఏప్రిల్ మొదటి వారంలో రౌండ్ టేబుల్ సమావేశం
- ➤ మూసీనది పునరుజ్జీవం పేరిట సీఎం రేవంత్‌రెడ్డి లక్షన్నర కోట్ల రూపాయల అవినీతికి తెరులేపుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.
- ➤ గాంధీ కుటుంబ సభ్యులు కూడా ఈ అవినీతుని వ్యతిరేకి స్తున్నా, దేవుడి పేరును ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్నారని, 'శివతాండవం చేస్తాను'అని అహంకారంగా మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి నిదర్శ నమని హెచ్చరించారు.
- ➤ బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్లతో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసినా, ప్రస్తుత ప్రభుుత్వం అనవసరంగా అంచనాలు పెంచి అవినీతికి మార్గం సుగుమం చేస్తోందని ఆరోపించారు.

మూసీనది పునరుజ్జీవం పేరిట సీఎం రేవంత్‌రెడ్డి లక్షన్నర కోట్ల రూపాయల అవినీతికి తెర లేపు తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. గాంధీ కుటుంబ సభ్యులు కూడా ఈ అవినీతుని వ్యతిరేకి స్తున్నా, దేవుడి పేరును ఉపయోగించి మిగతా 2లో



## కరీంనగర్ సీపీ అక్రమ వసూళ్లు



- ❖ హోంగార్డుల పోస్టింగ్‌ల్లో అక్రమాలు: పాడి కౌశిక్‌రెడ్డి
- ❖ కరీంనగర్ సీపీ గౌస్ ఆలం హోం గార్డు పోస్టింగ్‌ల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు.
- ❖ 337 మంది హోంగార్డులను కరీంనగర్ నుంచి సిరిసిల్ల, జగిత్యాలకు బదిలీ చేశారని, ఇందు లో 186 మందికి పోస్టింగ్ ఇచ్చేందుకు రూ.1.86కోట్ల సీపీ వసూలు చేశారని ఆరోపించారు.

కరీంనగర్ సీపీ గౌస్ ఆలం హోం గార్డు పోస్టింగ్‌ల్లో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీలో పోలీసు సంక్షేమంపై చర్చ మిగతా 2లో

# తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వే డుకలను. సున్నిపెంట వెస్టన్ కాలనీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించిన టిడిపి శ్రేణులు





**సున్నిపెంట, మార్చి 29 నిజం న్యూస్:** శ్రీశైలం మండలం సున్నిపెంట పార్టీ 4 44వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం సున్నిపెంట వెషన్ కాలనీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించి ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళి అ ర్పించడమైనది అనంతరం స్థానిక వెస్టన్ కాలనీ నందు పార్టీ జెండా ను ఎగరవేయడం తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ కా ర్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌర వం కోసం నందమూరి ఎన్టీఆర్ గర్జించి న రోజు ఈ రోజు.దేశ రాజకీయాలపై ప్ర భావం చూపిన ప్రాంతీయ పార్టీ తెలుగు దేశం పార్టీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ నంద మూరి తారక రామారావు విగ్రహానికి ని వాళులర్పించి తెలుగుదేశం పార్టీ దేశంలో క్రమశిక్షణ అంకితభావం కలిగి న శ్రేణులు తెలుగుదేశం పార్టీ సొంతం ఐకమత్యంగా పనిచేసి నియోజక వర్గా న్ని అగ్రస్థానంలో నిలబెడదాం స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి అత్యధిక కా ర్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం పా ర్టీ,100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు మంత్రి వర్యులు నారా లోకేష్ కల్పించా రు గత ప్రభుత్వంలో రాజధాని ఎక్కడ అంటే పేరు చెప్పే పరిస్థితి కూడా లేదు మార్చి 29 అనేది చరిత్రలో సువర్ణాక్షరా లతో లిఖించబడిన రోజు మార్చి29 అం టే కేవలం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మాత్రమే కాదు.తెలుగు వా రి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్ప డానికి పునాది పడినరోజు నాలుగు దశాబ్దాలు దాటి,ఇప్పుడు 44 ఏళ్ల తెలుగువాడి గొంతుకగా తెలుగుదేశం పార్టీ ప్రస్థానం కొనసాగుతోంది.ఈ సుదీర్ఘ ప్రయాణంలో అనేక సంక్షోభాలు,సవాళ్ల మధ్య కూడా అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ నా యకులు,కార్యకర్తలు,అభిమానులంద రికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుగుదేశం అంటే తెలుగు ప్రజల గుం డె చప్పుడు మార్చి 29,1982న హైదరా బాద్లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అ న్న ఎన్.టి. రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన రోజు.ఈ రోజు నుంచి మన ప్రస్థానం అంచెలంచెలుగా, అడుగ డుగునా కొనసాగుతోంది.ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల అహంకారపు చెరలో తెలుగువా రి ఆత్మగౌరవం అవమానాలు ఎదుర్కొం టున్నది చూసి,ఆ తెలుగు పౌరుషం ర గిలిపోతుందని భావించి.1982 మార్చి 29న అన్నగారు ఈ పార్టీని స్థాపించారు. సినీ జీవితంలోనే కాదు,రాజకీయ జీవి తంలో కూడా తనకు తానే సాటి అని ని రూపించిన మహానాయకుడు స్వర్గీయ ఎన్.టి.రామారావు."సమాజమే దేవాల యం, ప్రజలే దేవుళ్లు" అని నమ్మి, పేద ప్రజలను దేవుళ్లుగా తలచి సంక్షేమ రా జ్యాన్ని నిర్మించడానికి ఆయన తెలుగు దేశం పార్టీని స్థాపించారు.పార్టీ స్థాపించి న కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వ చ్చి,సామాజిక న్యాయం నూతన సం స్కరణలకు నాంది పలికారు.యుగాని కి ఒక్కరు చరిత్రను సృష్టించేవారు ఉం టారు.అలాంటి వ్యక్తి మన అన్నఎన్.టి. రామారావు."తెలుగు భాషలో మాట్లాడ టం నా హక్కు, ఇది నా సంస్కృతి" అని చెప్పి ప్రజల హక్కుల కోసం ఆయన చే సిన కృషి ఎన్నటికీ మరచిపోలేముప్రజా సంక్షేమ పాలనకు బాటలు వేసి, భారత రాజకీయ చరిత్రలో సంక్షేమ అధ్యాయా న్ని రాసిన పార్టీ తెలుగుదేశం.రూ.2 కి లో బియ్యం, ఆడబిడ్డలకు ఆస్తి హక్కు, పక్కాఇళ్లు,పింఛన్లు,భూమిలేనివారికి భూవసతి,పాలపంపిణీ.ఇలా ఎన్నో వి నూత్న పథకాలకు దేశంలోనే తొలిసారి శ్రీకారం చుట్టింది మన తెలుగుదేశం పా ర్టీ.చారిత్రాత్మక మండల వ్యవస్థను కూ డా ఎన్.టి.ఆర్ గారే ప్రవేశపెట్టారు.ఈ పథకాలు నేడు దేశవ్యాప్తంగా అనేక రా ష్ట్రాల్లో అమలవుతున్నాయి-ఇదే మన పార్టీ యొక్క గొప్పతనం.44 వసంతాల ప్రస్థానంలో ఎన్నో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు మన పార్టీ నిర్వహించిం ది.అన్న ఎన్.టి.ఆర్ ఆశయ సాధన కో సం ఆయన అడుగుజాడల్లోనే ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కూడా అదే దృఢ నిశ్చయంతో ముందు కు సాగుతున్నారు.ఎన్.టి.ఆర్ సామా జిక సంస్కరణలు తెచ్చినట్లు, చంద్రబా బు ఆర్థికాభివృద్ధి, విద్యుత్ సంస్కరణ లు, టెక్నాలజీ, పాలనా సంస్కరణలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. జాతీయ భావాలున్న పార్టీ మన తెలు గుదేశం పార్టీ.చంద్రబాబు నాయకత్వం లో రాష్ట్ర రాజకీయాల్లో మాత్రమే కాదు, జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పా త్ర పోషిస్తోంది."కదలి సాగుదాం మనం జన్మభూమికి.రుణం తీర్చడానికి"అంటు దేశంలోనే ప్రథమంగా ప్రజలను పాలన లో భాగస్వాములను చేసింది మన తె లుగుదేశం పార్టీనే.2014 విభజన త ర్వాత నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి పుంజుకునేలా చేయటంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోంది.ఒకవైపు అభివృద్ధి ప థంలో నడుపుతూనే,మరోవైపు ప్రజల కు మెరుగైన సేవలుఅందించింది.పోల వరం,ప్రజారాజధాని,అభివృద్ధి వికేంద్రీ కరణ- ఇవన్నీ మన పార్టీ విధానాలు పే దరికం లేని సమాజ స్థాపనే ధ్యేయంగా అనేక సంక్షేమ కార్యక్రమాలాను అమ లు చేస్తున్నాం.2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సామాజిక పెన్షన్లు రూ. 4,000కు పెంచడం,దీపం-2 కింద మహి ళలకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండ ర్లు, డీఎస్సీ ద్వారా టీచర్ల భర్తీ, యువత కు ఉపాధి - ఇలా ఎన్నో ఘన విజయా లు సాధించాం.ప్రభుత్వ సేవలను ప్రజల కు మరింత చేరువ చేయడానికి 'మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్'ను ప్రారంభిం చాం.తొలి ఏడాది పాలనలోనే రూ.8.5 0 లక్షల కోట్ల పెట్టుబడులు,6 లక్షల ఉ ద్యోగ అవకాశాలను ఆకర్షించాం.ఎన్ని కల ముందు ఇచ్చిన హామీల అమలు కు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం.రైతులు, యువత,కార్మికులు,మహిళలు, బడు గు బలహీన వర్గాల సంక్షేమమే మన ల క్ష్యం.ఈ లక్ష్యంతోనే చంద్రబాబు పార్టీ ని,ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తు న్నారు.తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల ప్రస్థా నంలో కార్యకర్తలదే కీలక పాత్ర. ప్రతి వి జయం వెనుకా మీ కష్టం,త్యాగం ఉంది. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత అండ!తెలుగుదేశం పార్టీ అంతా ఒకే కు టుంబం.ఈ కుటుంబం కులాలు, మతా లకు అతీతం. శిశువును తల్లి కంటికి రె ప్పలా కాపాడినట్లు మన పార్టీ ప్రతి కా ర్యకర్తను కాపాడుకుంటుంది.ఎన్.టి.ఆ ర్ మోడల్ స్కూల్, ఎన్.టి.ఆర్ ట్రస్ట్, ఎ న్.టి.ఆర్ బ్లడ్ బ్యాంక్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, గ్రీవెన్స్ సెల్ ద్వారా కార్యకర్తలకు అండగా ఉంటున్నాం. కో విడ్ సమయంలో కూడా ఆక్సిజన్, మం దులు, ఆహారం అందించాం.కార్యకర్తల క్షేమం మన పార్టీకి అత్యంత ముఖ్యం. అందుకే ప్రమాద భీమాను రూ.5 లక్షల కు పెంచాం.సొంత కుటుంబ సంక్షేమం కంటే పార్టీ బలోపేతం కోసం మీరు చేసి న కృషి అపారం.గత సైకో పాలనకు స్వ స్తి పలకడంలో మీరు కీలకం. మీ త్యాగ ఫలమే నేడు తెలుగుదేశం జాతీయ స్థా యిలో చక్రం తిప్పుతోంది.సొంత కుటుం బ సంక్షేమం కంటే పార్టీ బలోపేతం కో సం మీరు చేసిన కృషి అపారం.గత సైకో పాలనకు స్వస్తి పలకడంలో కార్యకర్తలు కీలకం ఈ 44 ఏళ్ల ప్రస్థానంలో తెలుగు దేశం పార్టీని గుండెల్లో పెట్టుకొని, ఎన్. టి.ఆర్ - చంద్రబాబు ఆశయ సాధన కోసం అకుంఠితంగా కృషి చేస్తున్న ప్రతి తెలుగువాడికి, ప్రతి కార్యకర్తకు నాహృ దయ పూర్వకధన్యవాదాలు.జై తెలుగు దేశం.జై ఎన్.టి.ఆర్.జై చంద్రబాబు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న నియోజకవర్గ పట్టణ మండ ల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు

# వడ్డేమానులో సీ.ఎస్.ఐ చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు...!!

చర్చ్ రోడ్డు నిర్మాణానికి సహకరించిన విలేఖరి నల్లమల్ల.స్వాములకు సన్మానం..!!



**నందికొట్కూరు మార్చి 29 నిజం న్యూస్:** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం వడ్డేమాను గ్రామంలో ఆదివారం మట్టల ఆదివారం సందర్భంగా సీ.ఎస్.ఐ చర్చిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చర్చికి రోడ్డు నిర్మాణానికి తమ వంతు సహాయం అందించిన సూర్య పత్రిక విలేఖరి నల్లమల్ల.స్వాములను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సీఎస్ఐ పాస్టర్ మరియు సంఘ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు.వారి సేవలను కొనియాడుతూ చర్చ్ అభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో చర్చ్ సభ్యులు,గ్రామస్థులు మరియు భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# పేద ప్రజల కోసం ఆవిర్భవించింది తెలుగుదేశం పార్టీ



**మాచవరంమార్చి 29 నిజం న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని సీనియర్ టిడిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణ అన్నారు. టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రమైన మాచవరంలోని బస్టాండ్ సెంటర్లో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కొల్లి కృష్ణ మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని ఆయన అన్నారు కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని పెట్టి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు అలాగే నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నూతన రాజధాని అమరావతి ఏర్పాటు చేసి దేశంలోనే అమరావతిని అగ్రగామి సంస్థగా నిలబెడుతున్నారన్నారు అనంతరం కేకులు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్లా సిహెచ్ నరసింహారావు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా శౌరి బాబు కోటేశ్వరరావు సొసైటీ అధ్యక్షులు పూర్ణయ్య పుసులూరి రామయ్య ఏదుల కోటేశ్వరరావు కుర్ర కోటయ్య నాగేశ్వరరావు పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# మాచవరంలో మండుతున్న ఎండలు 39 డిగ్రీల ఉష్ణోగ్రతను నమోదు



**మాచవరం మార్చి 29 నిజం న్యూస్:** మాచవరం మండలంలో ఎండలు మండిపోతున్నాయి ఆదివారం ఒక్కరోజే భానుడు తన ప్రతాపాన్ని చూపించడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయిపోయారు ఎన్నడూ లేనివిధంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రతను నమోదు కావడంతో మధ్యాహ్నానికి రోడ్లన్నీ ఖాళీ అయిపోయాయి. ఎండ తీవ్రతగా ఎక్కువగా ఉండటంతో అవసరమైతే తప్ప ఎండల్లో ప్రయాణాలు చేయవద్దని చేసినా గాని తప్పనిసరిగా వాటర్ బాటిల్ గొడుగు వినియోగించుకోవాలని డాక్టర్ సూచిస్తున్నారు గతంలో కంటే ఈ సంవత్సరం ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికీ అధికారులు సూచించారు

# గొలుగొండ మండలంలో మిన్నంటిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు

గ్రామగ్రామాన పార్టీ జెండా రెపరెపలు





**గొలుగొండ మార్చి 29 నిజం న్యూస్:** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గొలుగొండ గ్రామంలో జరిగిన ఈ వేడుకలకు అనకాపల్లి జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గొలుగొండ మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు పార్టీ స్థాపన ఉద్దేశాలను, పార్టీ సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతిన లోవరాజు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు గండేపల్లి రాము, ఎక్స్ సర్పంచ్ కొమరవోలు చిట్టిబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూపతి రావు రాజు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మజ్జి రాజేశ్వరి, వార్డ్ మెంబర్ తమ్మిన అప్పారావుతో పాటు గడ్డియ్య, చిట్ల శివ, బొర్రా రాజబాబు తదితరులు పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా మండలంలోని ఏ.ఎల్.పురం మేజర్ పంచాయతీలో కూడా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని శ్రేణులు ఉత్సాహంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యక్కల కమలాంబిక, ఎంపీటీసీ రుత్తల రామకృష్ణ, గ్రామ టిడిపి అధ్యక్షులు బొడ్డు జమీలు, స్కూల్ చైర్మన్ లగుడు రాజు ముఖ్యపాత్ర పోషించారు. పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి పాపారావు, లగుడు సన్నిబాబు, రెల్లి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రం శెట్టి అప్పన్న బాబుతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని జెండా ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు.పాతమల్లంపేటలో కూడా యువనాయకుడు గెడ్డం ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలవ్యాప్తంగా జరిగిన ఈ వేడుకలు తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

# మాచవరంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగ





**మాచవరం మార్చి 29 నిజం న్యూస్:** మాచవరం మండలంలో ఆదివారం క్రీస్తు దేవాలయ ల ఆధ్వర్యంలో మట్టల ఆదివారం పండుగ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రంగు పూలతో ఏర్పాటుచేసిన మట్టలతో చిన్నారులు ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు ప్రభాకర్ జీవిత ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. మాచవరం ఆర్.సి.యం చర్చి ఫాదర్ కిషోర్ ఆధ్వర్యంలోమాచవరం నుండి కొత్త గణేషన్ పాడు రోమన్ క్యాథలిక్ చర్చి వరకు సుమారు పది కిలోమీటర్ల మేర క్రైస్తవ సోదరి సోదరులు కాలిబాటన పాదయాత్ర నిర్వహించారు హసన్న జయము జయము దావీదు సూతునికి జయము జయము అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ కొనసాగించారు అలాగే ఈ పాదయాత్రలో పలు ఏసుప్రభు భక్తి గేయాలు ఆలపించారు ఈ పాదయాత్రలో సుమారు 500 మంది పాల్గొన్నారు ఆయా క్రీస్తు దేవాలయాల్లో ఏసుప్రభు సందేశాన్ని ప్రజలకు అందించి చిన్నారులకు సీట్లు పండ్లు పంపిణీ చేశారు.

# సర్వీసు రోడ్లు వేయడం చేతకాదా?

-రోడ్లకు మరమ్మత్తులు చేసిన వైసీపీ శ్రేణులు

-బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో వినూత్నంగా నిరసన చేపట్టిన నాయకులు





**రాజమహేంద్రవరం, మార్చి 29 నిజం న్యూస్:** ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా ఎంతో కృషిచేసి మోరంపూడి సెంటర్లో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఫ్లైఓవర్ నిర్మిస్తే గత రెండు సంవత్సరాల కాలంలో సర్వీస్ రోడ్లు వేయడంలో కూటమి పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, ప్రజల రోడ్ల భద్రతపై ఈ పాలకులకు శ్రద్ధ లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సిటీ అధ్యక్షులు బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో మోరంపూడి సెంటర్లో గోతులమయంగా ఉన్న సర్వీస్ రోడ్లకు ఆదివారం మరమ్మత్తులు చేపట్టారు.చిన్నతో పాటు జిల్లా అధికార ప్రతినిధి రొక్కం త్రినాథ్, జిల్లా వైఎస్ఆర్ టియుసి అధ్యక్షులు సప్పా ఆదినారాయణ సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టారు. గోతులను పూడ్చిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ప్రజల చిరకాల వాంఛను మార్గాని భరత్ రామ్ నెరవేర్చారన్నారు.మోరంపూడి ఫ్లైవర్ నిర్మించక ముందు వందలాదిమంది రోడ్డు ప్రమాదంలో మరణించారని, ఎంతోమంది గాయాలపాలయ్యారని అన్నారు.ఎంతోమంది నాయకులు ఎన్నో ప్రగల్భాలు పలికి నిర్మిస్తామని మాయ వాగ్దానాలు చేసేవారని, ప్రజలను నమ్మబలికారని కానీ అధికారంలోకి వచ్చాక ఏమీ చేయలేదన్నారు. కానీ మార్గాని భరత్ రామ్ మోరంపూడి ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అప్పటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఫ్లైవర్ నిర్మించారని అన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం ముగిసిన తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లు అయినా సర్వీస్ రోడ్లు నిర్మించలేకపోయారని, ఇది వారి చేతకానితనం కాదా అని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో సర్వీస్ రోడ్లలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్న విషయాన్ని తెలుసుకొని గోతులను పుడ్చడానికి తాము వచ్చామన్నారు. ఇకనైనా ఈ కూటమి ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి సర్వీస్ రోడ్లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కటకం చిన్న,గుడివాడ అప్పారావు,దాది గౌరీశంకర్,వంశీ, శంకు సత్య రాజు,నల్లా రామాంజనేయులు,బూర స్వామి,దువ్వాడ గౌరీశంకర్,పి. సోను, నాని, సత్యం,యు ఆర్ చిన్ని,మేడపాటి కృష్ణారెడ్డి,చీర్ల రాజకుమార్,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూ సమస్యల పరిష్కారానికి ఎస్సీ కమిషన్ కృషి: సభ్యులు రావాడ సీతారాం

-మండలంలో పర్యటించిన ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాం







**గొలుగొండ మార్చి 29 నిజం న్యూస్:** రాష్ట్రంలోని దళిత వర్గాల రాజ్యాంగబద్ధమైన హక్కుల రక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి ఎస్సీ కమిషన్ నిరంతరం అందుబాటులో ఉంటుందని కమిషన్ సభ్యులు రావాడ సీతారాం స్పష్టం చేశారు. ఆదివారం అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు. ల్యాండ్ సీలింగ్ భూములకు పట్టాలు మంజూరు చేయాలి పర్యటనలో భాగంగా సీహెచ్ నాగాపురం, కృష్ణదేవిపేట గ్రామాలను సందర్శించిన సీతారాం, ల్యాండ్ సీలింగ్ భూములకు సంబంధించి దళిత రైతులతో ముఖాముఖి చర్చించారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న తమ భూములకు పట్టాలు మంజూరు చేయాలని రైతులు కోరగా, తక్షణమే స్పందించిన ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

### దళితుల భూములపై అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

జోగంపేట ఎస్సీ కాలనీ పర్యటనలో బాధితులు తమ ఆవేదనను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తాండవ నిర్వాసితులకు కేటాయించిన 102 ఎకరాల జీడి మామిడి తోటల్లోకి 2017 నుంచి కొంతమంది వ్యక్తులు రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై సీతారాం ఘాటుగా స్పందిస్తూ, దళితుల భూములను ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులకు పూర్తి భద్రత కల్పించి, వారి భూములను వారికే అప్పగిస్తామని భరోసా ఇచ్చారు.

### డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల సందర్శన..వసతులపై ఆరా

గొలుగొండలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆయన, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న విద్యాబోధన, భోజన నాణ్యత మరియు వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య, తహసీల్దార్ నూకరాజు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డీవీఎంసీ మెంబర్స్ ఎండి రాజు, సహదేవుడు, అప్పారావు, కెవిపిఎస్ నాయకులు చిరంజీవి మరియు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వైపాలెం లో టీడీపీ 44వ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**యర్రగొండపాలెం మార్చి 29 నిజం న్యూస్:** యర్రగొండపాలెంలో పసుపు జాతర - ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో ఎన్టీఆర్ సెంటర్ నందు నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మసీదు వద్ద తెలుగుదేశం పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. దీంతో పట్టణంలో పసుపు సైనికులు ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రాంగణంలో పార్టీ జెండాను ఎరిక్షన్ బాబు ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ పై టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆవిర్భావ దినోత్సవ లైవ్ కార్యక్రమాన్ని కార్యకర్తలు, నాయకులతో పాటు కలిసి ఎరిక్షన్ బాబు వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో ఎరిక్షన్ బాబు కార్యకర్తలకు స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, కె ఎస్ ఎస్ లు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ డిపాజిట్లు అదుర్స్ ప్రవాస భారతీయులకు కలిసొస్తున్న రూపాయి పతనం

**ఏప్రిల్‌-అక్టోబర్‌ మధ్యకాలంలో 12 బిలియన్‌ డాలర్లు**



రూపాయి పతనం ప్రవాస భారతీయులకు కలిసొస్తున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతుండటంతో విదేశాల్లో స్థిరపడిన భారతీయులు దేశీయంగా భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారు. ఇక్కడ కూడా రియల్ ఎస్టేట్ రంగం అంతంత మాత్రంగానే ఉండటంతో ప్రత్యామ్నాయాల్లో భాగంగా డిపాజిట్లకు మొగ్గుచూపుతున్నారని రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఏడు నెలల్లో(ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) ఏకంగా 12 బిలియన్ డాలర్ల విలువైన డిపాజిట్లు చేశారు. వీటిలో ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్(ఎఫ్‌సీఎన్ఆర్) డిపాజిట్లు, నాన్-రెసిడెంట్ ఎక్స్‌టర్నల్(ఎన్ఆర్ఈ) డిపాజిట్లు, నాన్-రెసిడెంట్ ఆర్డినరి(ఎన్ఆర్‌వో) డిపాజిట్లు ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో చేసిన 6.11 బిలియన్ డాలర్ల డిపాజిట్లతో పోలిస్తే రెండు రెట్లు పెరిగాయి. దీంతో అక్టోబర్ 2024 చివరినాటికి ఎన్ఆర్ఐ డిపాజిట్లు 162.69 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతక్రితం ఏడాది ఇది 143.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఒక అక్టోబర్ నెలలోనే ప్రవాస భారతీయులు బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులు పెట్టడం విశేషం. వీటిలో అత్యధికంగా ఎఫ్‌సీఎన్ఆర్(బీ) డిపాజిట్ల రూపంలో వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. ఏడాది క్రితం 2.06 బిలియన్ డాలర్లు రాగా, ఈసారి మూడింతలు పెరిగి 6.1 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిపింది. ఏడాది నుంచి ఐదేండ్ల కాలపరిమితితో కూడిన డిపాజిట్లకు అత్యధిక మంది ఎన్ఆర్ఐలు ఆసక్తి చూపుతున్నారని, ఈ డిపాజిట్లు కూడా విదేశీ కరెన్సీ రూపంలో చేస్తుండటం విశేషం.

### 15 ఎ రూ.26,999కే ఐఫోన్


## 15.. ఫ్లిప్‌కార్ట్ బంపర్ ఆఫర్..!



15 ఎ ఐఫోన్ ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 (128)పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది. సాధారణంగా 15 128+ ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది. అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది. ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లోలో విడుదలైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐ-ఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది. 6.1 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓలెడ్ స్క్రీన్, డైనమిక్ ఐలాండ్ వంటి ఫీచర్లు ఉంటాయి.


### పెరుగుతున్న డిజిటల్ చెల్లింపుల ట్రెండ్

## 33శాతం పెరిగిన యూపీఐ క్యూఆర్ లావాదేవీలు




ఈ ఏడాది సెమీ అర్బన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని రిటైల్ షాపుల్లో యూపీఐ క్యూఆర్ లావాదేవీలు 33శాతం పెరిగాయి. దేశంలో డిజిటల్ చెల్లింపుల ట్రెండ్ పెరుగుతుందనడానికి ఇదే నిదర్శనమని పేనియర్‌బై విడుదల చేసిన నివేదిక చెబుతున్నది. వ్యాపార రుణాలు, వ్యక్తిగత బంగారం రుణాలు, ఈ ప్రాంతాల్లో సులభ నిబంధనలపై రివాల్వింగ్ ఇచ్చిన రుణాలతో సహా రుణ ఉత్పత్తుల్లో 297శాతం పెరుగుదల నమోదైంది. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఆర్థిక, డిజిటల్ సేవలు అందిస్తున్న 10లక్షల కంటే ఎక్కువ చిన్న రిటైలర్ల నుంచి సేకరించిన వాస్తవ లావాదేవీల డేటా ఆధారంగా నివేదికను రూపొందించింది. నివేదిక ప్రకారం.. బీమా పాలసీ కొనుగోలు, ప్రీమియం సేకరణ కోసం యూపీఐ క్యూర్ లావాదేవీల సంఖ్య ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు 127 శాతం పెరిగింది. అలాగే, కొత్తగా 96శాతం వినియోగదారులు పెరిగారు. పేనియర్ బై ఎండీ-సీఈవో ఆనంద్ కుమార్ బజాజ్ మాట్లాడుతూ బీమా, ఈ కామర్స్, రుణాలు తదితర సేవలు అందించేందుకు అవసరమైన సాధనాలను అందించడం ద్వారా స్థానిక రిటైలర్లకు సాధికారత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మైక్రో ఏటీఎంలు, ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థ నుంచి నగదు ఉపసంహరణలు ఈ ఏడాది తగ్గుముఖం పట్టాయి. అలాగే, పీఎం కిసాన్ వంటి పథకాల కింద నగదుల బదిలీ సమయంలో ఏఈపీఎస్ ద్వారా నగదు ఉపసంహరణలు 35-45శాతం పెరిగాయి. జమ్మూ కాశ్మీర్‌లో నగదు విత్‌డ్రాలు 74 శాతం పెరిగాయి.

## ఓలా ఒకేరోజు 3,200 స్టోర్లు




ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన సంస్థ ఓలా స్పీడ్ పెంచింది. ఒకేసారి దేశవ్యాప్తంగా 3,200 అవుట్‌లెట్లను తెరిచింది. దీంతో మొత్తం అవుట్‌లెట్ల సంఖ్య 4 వేలకు చేరుకున్నాయి. కొనుగోలుదారులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో మెట్రో, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో సైతం స్టోర్లను ప్రారంభించినట్లు ఓలా ఎలక్ట్రిక్ సీఎండీ భావిశ్ అగర్వాల్ తెలిపారు. దీంట్లోభాగంగా హైదరాబాద్‌లోనూ స్టోర్‌ను ప్రారంభించింది. సర్వీస్ సెంటర్ కలుపుకొని ఏర్పాటు చేసిన ఈ స్టోర్లలో పూర్తిగా ఆధునీకరించినట్లు చెప్పారు.

# మీ దీపాన్ని ఆరనివ్వరు




'అనాయాసేన మరణం.. వినా దైన్యేన జీవితం..' అని భగవంతుడిని కోరుకుంటారు చాలామంది. రోగాల పాలై, ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ.. దుర్భరమైన మరణం రావొద్దని దైవాన్ని ప్రార్థిస్తారు. ఎన్ని ఆరోగ్య సూత్రాలు పాటించినా.. అవసాన దశలో శరీరానికి ఏవో రుగ్మతలు రావడం ఖాయం. ఎవరో అదృష్టవంతులు రాత్రికి రాత్రి నిద్రలో కన్నుమూస్తారు! వృద్ధాప్యంలో ఎవరికీ భారం కాకుండా, ఎవరినీ దేహీ అనకుండా జీవితం సాగాలంటే మాత్రం అది మీ చేతుల్లోనే ఉంది. వయసులో ఉన్నప్పుడు ముందుచూపు లేకుండా వ్యవహరిస్తే.. ముదిమి వయసులో దేవుడు కూడా మిమ్మల్ని ఉద్ధరించలేడు. రిటైర్మెంట్ ప్లాన్ కచ్చితంగా చేసుకుంటే.. అనాయాసేన మరణం మాటేమిటో గానీ, వినా దైన్యేన జీవితానికి మాత్రం గ్యారెంటీ లభిస్తుంది. యంగ్ ఏజ్‌లో ఉన్నప్పుడు మనిషి జీవితం రాజమౌళి సినిమాలా కలర్‌ఫుల్‌గా అనిపిస్తుంది. వయసు పైబడే కొద్దీ.. ముగింపు లేని డైలీ సీరియల్‌లా భారంగా సాగుతుంది. జీవిత చరమాంకం కూడా సూపర్‌హిట్ కావాలంటే.. రిటైర్మెంట్ ప్లాన్ పక్కాగా ఉండాలి. మీ శేష జీవితాన్ని విశేషంగా గడపాలంటే.. ఇబ్బడిముబ్బడిగా ఆస్తులు కూడబెట్టడం కాదు! నెలకు లక్ష రూపాయల దాకా పెన్షన్ వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటే%౹% గడ్డాల నాడు కూడా బిడ్డలు మీ మాటలు వింటారు. ఇప్పుడంటే లక్ష వస్తే సరిపోతుంది. ఇప్పుడు మీరు ముప్పయ్‌లో ఉంటే మాత్రం ఈ లెక్క సరిపోదు. మీకు అరవై వచ్చేనాటికి నెలనెలా కచ్చితంగా రూ.2 లక్షలు మీ ఖాతాలో పడితేగానీ.. ప్రశాంత జీవితం గడిపే ఆస్కారం ఉండదు. కొత్త పెన్షన్ విధానంలో ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రిటైర్మెంట్ తర్వాత కచ్చితమైన పెన్షన్ వచ్చే అవకాశం లేకుండా పోయింది. ప్రైవేట్ ఉద్యోగుల సంగతి సరేసరి. ఏ ఉద్యోగం చేస్తున్నా అరవై దాటాక నెలకు కనీసం రూ.లక్ష వచ్చేలా పెన్షన్ ప్లాన్ చేసుకోవడం చాలా అవసరం. మీరు, మీ తదనంతరం మీ జీవిత భాగస్వామికి కూడా అంతే మొత్తం పెన్షన్ వచ్చేలా ప్లాన్ తీసుకోవాలి. నలభై ఏండ్ల వ్యక్తి%౹% నెలకు కనీసం రూ.20 వేల చొప్పున ఎస్ఐపీ కడితే.. రిటైర్మెంట్ నాటికి అది దాదాపు రూ.2 కోట్లకు చేరుతుంది. అప్పుడు ఆ మొత్తాన్ని ఇతర పెట్టుబడి సాధనాల్లో మేలైన దాన్ని ఎంచుకొని ఇన్వెస్ట్ చేసి.. ప్రతినెలా మీకు గ్యారెంటీగా పెన్షన్ వచ్చేలా చూసుకోవాలి. స్పష్టంగా చెప్పాలంటే%౹% రిటైర్ అయ్యాక మీరు బంగారు గుడ్డు పెట్టే బాతులా ఉండాలన్నమాట. అంటే మీరున్నంత కాలం ఆదాయం రావాలి. మీరు పోతేనే ఆదాయం వచ్చేపనైతే.. సమస్యలు కొని తెచ్చుకున్నట్టే. కూడబెట్టిన సొమ్మును ఒక్కసారిగా తీసుకోకుండా.. నెలవారీగా వచ్చే ఏర్పాటు చేస్తే.. మీ లెవల్ మరోలా ఉంటుంది.

### పైసా మే పరమాత్మ..

ఈ మాటలు కాస్త కఠినంగా అనిపించినా, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుంటేనే తెలివైన వారు అనిపించుకుంటారు. మానవ సంబంధాలన్నీ ఆర్థికం చుట్టూనే తిరుగుతున్నాయి. నెలకు ఎలాంటి ఆదాయం లేకుండా, కేవలం ఆస్తులు మూటగట్టుకొని ముసలితనంలోకి ప్రవేశిస్తే ఆశించిన ఆదరణ దక్కకపోవచ్చు. 'ముసల్ది, ముసలోడు ఎప్పుడు పోతారో!?' అని గోతికాడ నక్కల్లాగా ఎదురుచూస్తుంటారు వారసులు. అదే మీరు కామధేనువు అయితే! అంటే, మీరు బతికి ఉన్నంతకాలం నెలనెలా పెన్షన్ వస్తుందంటే మాత్రం మీ ప్రాణం అదే వారసులకు అపురూపంగా మారుతుంది. ఆస్తుల కోసం హత్యలు చేసే కిరాతకులు కూడా.. పెన్షన్ సొమ్ముకోసం తల్లిదండ్రులను నెత్తిన పెట్టుకొని చూసుకుంటారు. మీకు తిండి పెట్టకపోయినా, మంచి బట్ట కట్టకపోయినా.. మీ మనసు వికలం చెంది ప్రాణానికే ప్రమాదం రావొచ్చని కంగారుపడతారు. పొద్దునే కొడుకు గుడ్ మార్నింగ్ చెబుతాడు. 'తాతయ్యా, బామ్మా బై!' అంటూ మనవలు బడికి దారితీస్తారు. 'ఏం టిఫిన్ చేయమంటారు అత్తయ్యా' అని కోడలు మీ సలహా కోరుతుంది. 'పైసా మే పరమాత్మా హై' అంటే ఇదే!

### ఆయుష్షు పెంచుతారు

ఒక్కమాటలో చెప్పాలంటే.. వాళ్ల చేతులు కాలినా మీ దీపాన్ని ఆరనివ్వరన్నమాట. ఒంట్లో నలతగా ఉందంటే చాలు.. హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్తారు. బైపాస్ సర్జరీ చేయిస్తారు. ఇద్దరు కొడుకులు ఉంటే స్టంట్లు నేను వేయిస్తానంటే నేను వేయిస్తానంటూ స్టంట్లు చేస్తారు. ఓ లక్ష ఆసుపత్రి బిల్లు కట్టి మీ ఆయుష్షును పెంచితే.. మరో రెండేండ్లు పెద్ద ప్రాణం ఉంటుందని వారి నమ్మకం. ఆ రెండేండ్లూ నెలకు లక్ష వస్తుందనే ఆశ. ప్రస్తుతం మనదేశంలో పెన్షన్ అందుకుంటున్న వారిలో వందేండ్ల పైబడినవారు ఆరువేల మంది వరకు ఉన్నారు. వీళ్లకు ప్రతినెలా వస్తున్న పెన్షన్ లక్షకు పైనే! ఆ వారసులు వీళ్లను ఎంత ఆరోగ్యంగా చూసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. అందరూ అలా ఉంటారని కాదు! ఈ రోజుల్లో కాసులకే విలువ ఇచ్చేవాళ్లు చాలామంది కనిపిస్తున్నారు. మరో పాతికేండ్లకు ఇంటింటా ఈ తరహా వ్యక్తి ఉండొచ్చు. వారి దురాశే.. పెన్షనర్‌కు శ్రీరామ రక్ష!



# బీమాకు తగ్గుతున్న గిరాకీ ఏటేటా పడిపోతున్న కొత్త పాలసీ కవరేజీలు

**2023-24లో 4 నుంచి 3.7 శాతానికి క్షీణించిన వృద్ధి**

**ఐఆర్‌డీఏఐ వార్షిక నివేదికలో తేటతెల్లం**



ఓవైపు దేశంలో 'అందరికీ బీమా' లక్ష్యంతో భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఐఆర్‌డీఏఐ) ముందుకెళుతుంటే.. మరోవైపు ఏటేటా పాలసీలు తీసుకునేవారి సంఖ్య క్షీణిస్తున్నది. 2047కల్లా ప్రతీ భారతీయునికి బీమా ఉండాలన్నది బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ ఆశయం. కానీ గత రెండు ఆర్థిక సంవత్సరాల తీరును చూస్తే.. ఇది నెరవేరడం అంత ఈజీ కాదని స్పష్టమైపోతున్నది. అవును.. ఐఆర్‌డీఏఐ 2023-24 వార్షిక నివేదికలోని వివరాలను చూస్తే ఇంతే మరి. గత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశంలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ (జీడీపీలో వార్షిక ప్రీమియంల నిష్పత్తి) 3.7 శాతానికి పరిమితమైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 4 శాతంగా ఉండటం గమనార్హం. ఇక 2021-22లోనైతే 4.2 శాతంగా నమోదైంది. దీంతో ఏండ్లు గడుస్తున్నకొద్దీ కొత్త పాలసీలు అంతకంతకూ పడిపోతున్నాయన్నమాట. ఏటేటా ఇన్సూరెన్స్ కంపెనీలు వసూలు చేస్తున్న బీమా ప్రీమియంల ఆధారంగా ఈ బీమా పెనెట్రేషన్‌ను అంచనా వేస్తారన్న విషయం తెలిసిందే.

### జీవిత బీమాలో..

జీవిత బీమాను తీసుకోవడంలో చాలామంది అంతగా ఆసక్తి చూపట్లేదని తాజా ఐఆర్‌డీఏఐ రిపోర్టు ఆధారంగా తేటతెల్లమవుతున్నది. ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన సంవత్సర కాలంలో లైఫ్ ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వృద్ధిరేటు 2.8 శాతానికి తగ్గుముఖం పట్టింది. అంతకుముందు ఏడాదిలో ఇది 3 శాతంగా ఉన్నది. ఇక నాన్-లైఫ్ కవరేజీలు 1 శాతంతో స్థిరంగా ఉన్నాయి. దీంతో దేశంలో బీమా వ్యాప్తికి మరింతగా కృషి చేయాలని బీమా రంగ సంస్థలకు ఐఆర్‌డీఏఐ పిలుపునిచ్చింది. వచ్చే 23 ఏండ్లలో (2047 నాటికి) దేశంలోని మొత్తం జనాభాకు బీమా సదుపాయం ఉండేలా శ్రమించాలన్నది.

### పెరిగిన తలసరి ప్రీమియం

గత ఆర్థిక సంవత్సరం తలసరి బీమా ప్రీమియం 95 డాలర్లకు పెరిగింది. అంతకుముందు ఇది 92 డాలర్లే. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్‌లో 22 నుంచి 25 డాలర్లకు పెరగగా.. లైఫ్ ఇన్సూరెన్స్‌ల్లో 70 డాలర్లుగానే ఉన్నది. కాగా, 2016-17 నుంచి ఏటా తలసరి బీమా ప్రీమియంలు పెరుగుతూనే ఉన్నట్టు ఐఆర్‌డీఏఐ చెప్తున్నది. ఇదిలావుంటే గత ఏడాది ప్రపంచ బీమా నమోదులో వృద్ధి 7 శాతంగా ఉన్నది. జీవిత బీమాలో 2.9 శాతంగా, జీవితేతర బీమా పాలసీల్లో 4.1 శాతంగా ఉన్నట్టు అంచనా. ఇక 2023లో ప్రపంచ తలసరి బీమా ప్రీమియం 889 డాలర్లుగా ఉన్నది. అమెరికా, దక్షిణ కొరియా, బ్రిటన్‌లలో ఇన్సూరెన్స్ పెనెట్రేషన్ వరుసగా 11.9, 11, 9.7 శాతాలుగా ఉన్నాయి. దక్షిణాఫ్రికాలోనూ 11.5 శాతం నమోదవడం విశేషం. నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలో 2023-24కుగాను క్లెయిముల నిష్పత్తి స్వల్పంగా తగ్గినట్టు ఐఆర్‌డీఏఐ తెలిపింది. 82.52 శాతంగా ఉందన్నది. 2022-23లో ఇది 82.95 శాతంగా ఉన్నది.

### పసిడి పరుగో పరుగు ఏడాదికాలంలో

# 30 శాతం వరకు పెరిగిన ధరలు



**2025లో పెద్దగా మార్పుండదంటున్న విశ్లేషకులు**

బంగారం ధగధగ మెరుస్తున్నది. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు ఏర్పడటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో ప్రస్తుతేడాది ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. దీంతో గడిచిన ఏడాదికాలంలో బంగారం, వెండి ధరలు 30 శాతం వరకు పెరిగాయి. అగ్రరాజ్యం అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతుండటం, పశ్చిమాసియా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులు కారణంగా ఈ ఏడాది ధరలు భారీగా పెరిగాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం బంగారం ధరలు దేశవ్యాప్తంగా రూ.76 వేల నుంచి రూ.78 వేల స్థాయిలో ఉన్నాయి. కానీ, వచ్చే ఏడాది తులం పుత్తడి ధర రూ.81 వేల స్థాయిలో ఉంటుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. పుత్తడితోపాటు వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో పాటు ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెళ్లు, హెల్త్‌కేర్, ఎలక్ట్రిక్ వాహనాల్లోనూ వెండి వాడకం భారీగా పెరిగింది. సరఫరా-డిమాండ్ మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటం కూడా ధరలు పెరగడానికి కారణమని వారు అంటున్నారు.

### ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లు తగ్గించడం

ఫెడరల్ రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను క్రమంగా తగ్గించడం కూడా ధరలు పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషిస్తున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి వడ్డీరేట్లను అర శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా కారణమన్నారు. యూఎస్ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మళ్లీ గెలవడంతో వ్యాపార అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశాలున్నట్లు వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, ఈక్విటీ మార్కెట్లు కుప్పకూలుతుండటం కూడా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన గోల్డ్‌వైపు మళ్లించారు. గడిచిన రెండు నెలల్లో ఈక్విటీ మార్కెట్లు 11 శాతం వరకు నష్టపోయాయి. అలాగే పలు దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు 500 టన్నులకు పైగా బంగారాన్ని కొనుగోలు చేశాయి.

**ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు**

**అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం**

**అమెరికా ఆర్థిక సంక్షోభంలోకి జారుకోవడం**

**పెట్టుబడిదారులు ఈక్విటీల కంటే అతి విలువైన లోహాలకు మొగ్గుచూపడం**

**క్రమంగా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా..**

**మధ్య తూర్పుదేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకోవడం ..**